క్లుప్తంగా

వైభవంగా వేంకటేశ్వర కల్యాణం



కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో వెంచేసి యున్న శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవ వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో వేకువ జాము నుండే స్వామివారికి కలశ పూజ, అభి షేకాలు, తదితర ప్రత్యేక పూజా కార్యక్రమా లను ఘనంగా నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు, స్వామివారి కల్యాణం వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా జరిపించారు. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

పరామర్శ



వివరాలు తెలుసుకుంటున్న నాగేశ్వరరావు

ములకలపల్లి: భూవివాద దాడిలో తీవ్రంగా గాయపడ్డ విలేకరి జలగం సుభాష్‌ను మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం పరామర్శించారు. శనివారం సుభాష్‌ను కలిసి, ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడొద్దని, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మోరం పూడి అప్పారావు, దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పోతు గంటి క్రాంతి, కరుటూరి కృష్ణ, శనగపాటి రవి తదితరులు ఉన్నారు.

రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని పాత ఎల్‌ఐసీ ఆఫీస్ రోడ్డులోని ఆల్ పెన్షనర్స్ డివిజన్ కార్యాలయంలో సోమవారం ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అసోసియే షన్ డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వరంగల్ శరత్ మాక్స్ విజన్ ఆస్పత్రి వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవర మైన వారికి ఆపరేషన్ నిర్వహిస్తారని పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యా యులు, హెల్త్ కార్డు ఉన్న వారు పరీక్షలు చేయించుకోవచ్చని పేర్కొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎస్సై రాజమౌళి

ములకలపల్లి: మండలపరిధిలోని సర్పాపురం శివారులోగల కోటెమ్మ తల్లి ఆలయ 18వ వార్షికోత్సవ పోస్టర్లను ఎస్సై రాజమౌళి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిటీ చైర్మన్ బజ్జూరి కృష్ణ మాట్లాడారు. 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ ఉత్సవాలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్సై రాజమౌళిని సత్కరించారు. కమిటీ సభ్యులు గుంట్రు సాయి, బజ్జూరి ఈశ్వర్, వినయ్, సురేశ్, గ్రామస్తులు వాగే శేషగిరి, పామర్తి వెం కటేశ్వరరావు, మరీదు నాగు, పామర్తి కృష్ణ, బజ్జూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అశ్వారావుపేటరూరల్: అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఏఎస్సై యాఖుబ్ అలీ తెలిపిన వివరాల ప్రకారం.. మండలం లోని వినాయకపురం వద్ద శనివారం తెల్లవారు జామున పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో నారాయణపురం వైపు నుంచి ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్‌ను నిలిపి తనిఖీ చేయగా, అను మతులు లేకపోవడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు డ్రైవర్ కుంజా మోజేష్, యజమాని వనమ నాగ రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

దాడికి పాల్పడటం తగదు

అశ్వారావుపేటరూరల్: కార్యకర్తపై దాడికి పాల్పడటం తగదని, ఇలాంటి దాడులను ప్రోత్సహించే వారిపై పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని కాంగ్రెస్ నాయకులు మొగళ్లపు చెన్నకేశవరావు అన్నారు. శనివారం మండలం లోని ఆసుపాక గ్రామానికి చెందిన పార్టీ కార్య కర్త కొప్పుల శ్రీనివాస్‌ను పరామర్శించి, దాడి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ నెల6న నాయ కులు జూపల్లి రమేష్‌కు వ్యతిరేకంగా మాట్లాడు తున్నాడనే కారణంతో అతని అనుచరులు శ్రీనివాస్‌పై దాడికి పాల్పడ్డారని ఆరోపిం చారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కే పాషా, నాయకులు జ్యేష్ఠ సత్యనారాయ ణ చౌదరి, ఎస్.బాలయ్య ఉన్నారు.

సూపర్‌ఫాస్ట్‌గా రాదే..



కాకతీయ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు

ఆలస్యంగా చేరుకుంటున్న కాకతీయ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్

- మణుగూరు నుంచి టంఛన్‌గానే.. సికింద్రాబాద్ నుంచే రెండు గంటల లేటు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు
- రద్దు చేసిన రైల్వే సర్వీసులను పునరుద్ధరించాలని వేడుకోలు
- ఇప్పటికే నిలిచిన బస్ సౌకర్యం

మణుగూరు రూరల్: చుక్ చుక్ బండి.. గమ్యానికి చేరేదాక తిప్పలండి అంటూ రైలు ప్రయాణికులు సికింద్రాబాద్–మణుగూరు కాకతీయ సూపర్ ఫాస్ట్‌పై పాటలు పడుకుంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాకతీయ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ మణుగూరు నుంచి రాత్రి 9.45 నిమిషాలకు టం ఛన్‌గా బయలుదేరి మరుసటి ఉదయాన్నే 4.30 గం టల్లోగా ప్రయాణికులను సికింద్రాబాద్ గమ్యానికి చేరవేస్తోంది. కానీ సికింద్రాబాద్ నుంచి మణు గూరు రావాలంటే ప్రయాణికుల ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో రాత్రి 11.45 నిముషాలకు బయల్దేరాల్సిన రైలు రెండు గంటల పాటు ఆలస్యంగా బయల్దేరుతుండడంతో ప్రయాణికులు, వృత్తి రీత్యా మణుగూరుకు వచ్చే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాధా రణంగా కాకతీయ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 6 గంటల కల్లా రావాల్సి ఉండగా... జరుగుతున్న జాప్యం వల్ల వారు మణుగూరు వచ్చే సరికి ఉదయం 8 గంటలు అవుతోంది. కాకతీయ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు గుంటూరు–రేపల్లె లింక్ కలపడం వల్లే మణుగూరుకు వచ్చేందుకు ఆలస్యం అవుతోం దని పలువురు ప్రయాణికులు పేర్కొంటున్నారు.

మూన్నాళ్ల ముచ్చటగా బస్ సౌకర్యం..

గతేడాది రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ మణుగూరు డిపో నుంచి ప్రత్యేక బస్ సర్వీస్‌ను ఏర్పాటు చేశారు. రైలు సమ యానికి మణుగూరు చేరుకోక పోవడం, ఇతర కారణాలతో బస్ సర్వీస్‌ను కొనసాగించలే కపోయారు. దీంతో ఆ బస్ సర్వీస్ కాస్త మూన్నాళ్ల ముచ్చ టగానే మిగిలిపోయింది. తద్వారా మళ్లీ ఆటోవాలాలకు అడ్డు అదుపు లేకుండాపో యింది. రైలు ప్రయాణికుల సౌకర్యార్థం మళ్లీ బస్ సర్వీస్ నడిపించాలని రైలు ప్రయాణికులు కోరుతున్నారు.



మణుగూరు రైల్వేస్టేషన్

రద్దయిన రైళ్లు ఏవీ..?

కోవిడ్‌కు ముందు మణుగూరు నుంచి కాకతీయ సూపర్‌ఫాస్ట్‌తో పాటు కాకతీయ పాస్ట్ ప్యాసింజర్, బెల్లాంవి రైళ్ల రాత్రి, ఉదయం, మధ్యాహ్నం వేళల్లో వచ్చి వెళ్లేవి. దీంతో ప్రయాణికులు రైలులో ప్రయా ణించేందుకు ప్రజలు ఆసక్తి చూపేవారు. కోవిడ్ నేప థ్యంలో రెండు రైళ్లను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం అనంతరం ఆ రైల్వే సర్వీసు లను పునరుద్ధరించింది. కానీ మణుగూరు నుంచి రద్దు చేసిన రెండు రైల్వేసర్వీస్‌లను నేటి వరకు పునరుద్ధరించలేదు. తద్వారా ఒకే రైలు సర్వీస్ కావ డంతో ప్రయాణికుల సంఖ్య పెరిగి ఇబ్బందులకు దారి తీస్తోంది. సికింద్రాబాద్ నుంచి మణుగూరు వచ్చే రైలును సరైన సమయానికి గమ్యానికి చేరుకునేలా చర్యలు చేప ట్టాలని, రద్దు చేసిన ఫాస్ట్ ప్యాసింజర్, బెల్లాంవి రైళ్లను పున రుద్ధరణకు ఎమ్మెల్యే, మంత్రులు, రైల్వే అధికారులు కృషి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆహా.. ఆవకాయ..!



తెలుగు వారి లోగిళ్లు.. పచ్చళ్లకు కూడళ్లు అని చెబుతూ ఉంటారు. ముఖ్యంగా పచ్చళ్లలో రాజు లాంటి ఆవకాయ గురించి ఎవ్వరికీ కొత్తగా పరిచయం చేయనవసరం లేదు. ఇంటింటా సుపరిచితమైన ఆవకాయ తినేందుకు ప్రజలు ఇష్టపడుతుంటారు. ఈ ఏడాది పచ్చడి మామిడి కాయలు సీజన్ చివరిదశకు చేరినా ప్రజలు ఆవకాయ పచ్చళ్లను పెడుతూనే ఉన్నారు.

– భద్రాచలం అర్బన్



అమ్మకానికి సిద్ధంగా ఉన్న పచ్చడి మామిడికాయలు

- పచ్చడి తయారీలో మహిళల నిమగ్నం
- మార్కెట్లో మామిడికాయలకు డిమాండ్
- పెరిగిన ఇతర వస్తువుల ధరలు

సండే స్పెషల్

ఆవకాయ సీజన్ వచ్చేసింది వేసవి వచ్చిందంటేనే పచ్చళ్ల సీజన్ ప్రారంభమవుతుంది. మామిడికాయ పచ్చడిని రకర కాలుగా పెట్టుకోవడం అనాదిగా ఆనవాయితీగా వస్తోంది. వ్యవసాయ కుటుం బాల్లో సీజన్ వచ్చిందంటే చాలు పెద్ద జాడీల నిండా పచ్చళ్లను సిద్ధం చేసుకుం టారు. ప్రతీ రోజూ అన్నంలో కూరలతో పాటు పచ్చడిని తినేందుకు ఇష్టపడుతుంటారు.

సీజన్ ప్రారంభానికి ముందే...

ప్రస్తుత సీజన్‌లో ప్రతీ కుటుంబం తమ శక్తికి తగ్గట్టు ఆవకాయ ఇతర పచ్చళ్లు తప్పనిసరిగా తయారు చేసుకుంటారు. సాధారణంగా సీజన్ ప్రారంభం కాకముందే వీటిని పూర్తి చేస్తారు. జలాలు, నీలలు, నాట్లు వంటి తదితర రకాల మామిడి కాయలు మార్కెట్ లోకి వస్తున్నాయి. సాధారణ రకాల 100 కాయలు 2,000 నుంచి 2,500 వరకూ, నాణ్యమైన రకాలైన లేదా ఇతర పచ్చడి కాయల రకాలు 100 కాయలను రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకూ విక్రయిస్తున్నారు. పచ్చడి పట్లే మామిడి కాయలను ముక్కలుగా కొడుతూ కొందరు ఉపాధి పొందుతు న్నారు. ఇందుకోసం ఒక్కో మామిడికాయకు రూ.2 చొప్పున, మరి డిమాండ్ ఉన్న సమయంలో రూ.4లు కూడా తీసుకుంటున్నారు.

పచ్చళ్లకు ధరాఘాతం

మామిడికాయలతో పాటు పచ్చడి పట్టడానికి వినియోగించే మామడికాయలు గానుగ నూనె, ఎం డుమిర్చి, ఆవాలు, మెంతులు, వెల్లుల్లి ధరలు బాగా పెరగడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలకు పచ్చడి పెట్టడం భారంగా మారుతుంది. కుంచుడు ముక్కలతో పచ్చడి పెట్టాలంటే దాదాపుగా రూ.2 వేలు ఖర్చవుతుంది. పెరిగిన ధరల కారణంగా పచ్చళ్లను పట్టుకునే పరిస్థితి లేదని పలువురు వాపో తున్నారు. అయినా ఆవకాయ మీద ప్రేమతో వారి పరిస్థితిని బట్టి తక్కువ పరిమాణంలోనైనా పచ్చడి పెట్టుకుంటున్నారు.



ముక్కలు కోస్తున్న దృశ్యం

పదేళ్లుగా అమ్ముతున్నాను..



పదేళ్లగా వివిధ రకాల పచ్చడి మామిడికాయలు అమ్ముతు న్నాను. ఈ ఏడాది రైతుల మాకు అధిక ధరకు అమ్మడం తో మాకు గిట్టుబాటు ధర కావడం లేదు. ప్రస్తుతానికి ఈ ఏడాది పచ్చడి మామిడికాయల అమ్మకం తక్కువగానే ఉంది. కొనుగోలు చేసే వాళ్లు కూడా తక్కువ సంఖ్యలోనే కొనుగోలు చేస్తున్నారు.

– రాము, పాల్వంచ, వ్యాపారి

ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం..

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మణుగూరు టౌన్: వరదలతో భవిష్యత్‌లో ప్రజలు ఇబ్బందులు పడకుండా సమగ్రమైన సర్వే నిర్వహిం చి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంత లకు తరలించి ప్రభుత్వం తరుపున ఇందిరమ్మ ఇం డ్లు కట్టిస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీనిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని గోదావరి వరద ప్రభావిత ప్రాంతమైన కమలాపురం గ్రామ ప్రజలు వరద సమస్యతో సతమతమవుతున్నామని సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు శనివారం ప్రజాభవన్‌లో వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలు ఏకరువు పెట్టారు. స్పందించిన ఎమ్మెల్యే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

పరామర్శ..

మున్సిపాలిటీలోని పీకే–1 సెంటర్‌కు చెందిన రొండ వెంకటేశ్వర్లు మరణించగా, శనివారం దశ దిన కర్మలకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామ ర్శించారు. శేషగిరినగర్‌కు చెందిన వేముల భిక్షం అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన నివాసా నికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్, ప్రజాప్రతినిధు లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

త్రీ ఫేజ్ సమస్య పరిష్కరిస్తాం..

దుమ్ముగూడెం: గ్రామాల్లో నెలకొన్న త్రీ ఫేజ్ విద్యుత్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని రైతు లు ఆందోళన చెందొద్దని ఏడీఏ వేణు, సబ్ ఇం జనీర్ రాజేష్ అన్నారు. మండలంలోని ధర్మారం, రేగుంట గ్రామాలలోని త్రీఫేజ్ విద్యుత్ సమస్యపై రైతులతో శనివారం గ్రామాల్లో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచన లు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినిల్, కాకా వెంకటేశ్వర్లు, రైతులు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న విద్యుత్ అధికారులు

తీన్మార్ మల్లన్న విజయంపై సంబురాలు



దుమ్ముగూడెంలో..

దుమ్ముగూడెం : పట్టభద్రుల ఎంఎల్‌సిగా తీన్మార్ మల్లన్న విజయం సాధించడంతో లక్ష్మీనగరం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరు పుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్స్, మిఠాయిలు పంచుకుని సందడి చేశారు. కాంగ్రెస్ మండలాధ్య క్షులు విరమాచినేని వీనిల్, మాజీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, ప్రవీణ్, శిరపు అప్పల రెడ్డి, పిలక వెంకటరమణ రెడ్డి, స్వామి, కెల్లా శేఖర్, డింగి సం దీప్ రెడ్డి, అయ్యపు రెడ్డి శ్రీధర్, బాలాజీ, కుర్సం నాగరాజు, జీరి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.



మణుగూరు రూరల్: కేక్ కట్ చేస్తున్న నాయకులు

మణుగూరు రూరల్ : తీన్మార్ మల్లన్న గెలుపొంద డంపై మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం సంఘ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని బాణా సంచా కాల్చారు. సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వన్నం కృష్ణమో హన్, గాండ్ల సురేష్, నియోజకవర్గ కోఆర్డినేటర్ వలసాల వెంకటరామారావు, నాయకులు ఆవుల కనకయ్య, శ్రీనివాస్, ఆవుల సర్వేశ్వరరావు, గాజుల రమేష్, మర్రి సారంగపాణి, జక్కుల రాజబాబు, మాదాసు సాయిబాబా, బత్తిని రాంచందర్, పోట్ల ముత్తయ్య, యూత్ నాయకులు కాట్రగడ్డ సురేంద ర్, పోట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'బడిబాట'



బూర్గంపాడు: సారపాకలో..



దమ్మపేటలో..

బూర్గంపాడు: మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వ హించారు. చిన్నారులతో కలసి అంగన్‌వాడీ కార్యక ర్తలు, ఐసీడీఎస్ అధికారులు ర్యాలీ నిర్వహించారు.

దమ్మపేట: మండలంలోని గున్నేపల్లి, గణేష్‌పాడు, గట్టుగూడెం గ్రామాల్లో అంగన్వాడీల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంను నిర్వహించారు. అంగ న్వాడీ సూపర్‌వైజర్ రఘుపతి మాట్లాడుతూ... మూడేళ్లు నిండిన పిల్లలను తప్పనిసరిగా అంగ న్వాడీ కేంద్రాలకు పంపాలనిసూచించారు. ఎంపీ డీఓ రవీంద్రనాథ్ రెడ్డి, ఎంఈఓ కీసర లక్ష్మి, స్పెషల్ ఆఫీసర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

రామోజీరావు మృతికి నివాళి



నివాళులర్పిస్తున్న ప్రెస్‌క్లబ్ బాధ్యులు

అశ్వారావుపేటరూరల్/మణుగూరు టౌన్: రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు (88) మృతిపై పలువురు సంతాపం ప్రకటిం చారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యాన శనివారం ఆయన చిత్రప టం వద్ద నివాళులర్పించారు. ప్రెస్‌క్లబ్ బాధ్యు లతో పాటు కాంగ్రెస్, బీఆర్‌ఎస్, సీపీఎం, సీపీఐ నాయకులు పాల్గొన్నారు. అలాగే, రామోజీరావు మృతిపై ఎమ్మెల్యే పాయం వెంక టేశ్వర్లు ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు.

గొడుగులు పంపిణీ



గొడుగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

బూర్గంపాడు: ఐటీసీ అనుబంధ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో సారపాకలోని వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. శనివారం సారపాకలో జరిగిన కార్య క్రమంలో నిరుపేద వీధి వ్యాపారులకు గొడు గులను అందించారు. ఈ సందర్భంగా ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్‌హెడ్ ప్రణవ్ శర్మ మాట్లా డుతూ.. ఐటీసీ అనుబంధ సంస్థలు అందించే సహయ, సహకారాలతో పేదలు ఆర్థికాభివృ ద్ధి సాధించాలన్నారు. అధ్యక్షుడు జయంత్ కుమార్ దాస్, అధికారులు చెంగలరావు, నాగ మల్లేశ్వరరావు, డీవీఎం నాయుడు, రాంబాబు, ఏసుబు, సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రశే ఖర్, ప్రతాప్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు మృతి

ములకలపల్లి : తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ మండల తొలి అధ్యక్షుడు పాలకుర్తి ప్రసాద్ (55) పొగళ్లపల్లిలోని ఆయన స్వగృహం లో శనివారం వేకువజామున గుండెపోటుకు గురికాగా, ఆస్పత్రికి తరలించేలోగానే మృతి చెందాడు. ఈ మేరకు పలువురు ఆయన మృత దేహానికి పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వ రరావు, తాటి వెంకటేశ్వర్లు, నాయకులు దిండి గాల రాజేందర్, జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వర రావు, మాజీ ఎంపీపీ కీసరి లక్ష్మణరావు, ము నీర్, జబారు, సత్యనారాయణ, మోరంపూడి అప్పారావు, తేళ్ల చెన్నయ్య, నరాటి ప్రసాద్, మంగపతి, సీతారాములు, కృష్ణ, పుష్పాల చం దర్‌రావు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

'ఉపాధి' బకాయిలు చెల్లించాలి

అశ్వాపురం: ఉపాధి హామీ పథకంలో పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయ కుడు దండి రాములు డిమాండ్ చేశారు. మం డల పరిధిలోని మల్లెలమడుగులో శనివారం ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీలకు నెలల తరబడి వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనిచ, తక్షణమే ఉపాధి హామీ కూలీలకు బకాయిలు చెల్లించాలన్నారు.

రాజీతో సమస్యల పరిష్కారం

భద్రాచలంటౌన్: ప్రజలు ఏళ్ల తరబడి ఎదుర్కొం టున్న కోర్టు పరిధిలోని సమస్యలను రాజీతో పరిష్కారించుకోవచ్చని భద్రాచలం ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక న్యాయస్థానంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆయన పలు కేసులను పరిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 834 కేసు లకు పరిష్కారం చూపించామని, అందులో 21 కేసు లు రాజీ, 89 కేసులు జరిమానా, 40 బ్యాంక్ పీఎల్ సీ కేసులకు సంబంధించి రూ.51 లక్షలు స్టేట్ బ్యాం క్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లకు వసూల్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం పలు కేసుల పరిష్కా రానికి కోర్టుకు వచ్చిన వారికి పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీ.చైతన్య, దుర్గబాయ్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మణుగూరు రూరల్: పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్ష దారులు సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు మెజిస్ట్రేట్ సూరిరెడ్డి సూచించారు. శనివారం మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ కోర్ట్ ఆవర ణలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లోక్ అదాలత్‌లో మణుగూరు, అశ్వాపురం, ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ల పరిధిలో 373 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిర్ర శ్రీనివాసరావు, న్యాయవాదులు సర్వేశ్వరరావు, పోశం భాస్కర్, కుర్మా విజయ్‌రావు, రామ్మోహన్‌రావు, వాసవి, సం ధ్య, రుద్ర నాగరాజు, వి.రమేష్, కవిత, సరస్వతి, శైలజ, సావిత్రి, పద్మావతి పాల్గొన్నారు.



భద్రాచలంటౌన్: లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న న్యాయమూర్తి వెంకటేశ్వర్లు



మణుగూరు రూరల్: మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ సూరిరెడ్డి

మృగశిర సందడి..

తొలకరి జల్లులతో పలకరించే మృగశిర కార్తె సందడి గ్రామాల్లో, పట్టణాల్లో శనివారం నెలకొంది. ఈ మేరకు చేపలు తినడం ఆనవాయితి కావడంతో జనం చేపల కోసం ఎగబడ్డారు. ఈ సందర్భంగా చేపల మార్కెట్లు జనంతో కిక్కిరిసిపోయాయి. పలుచోట్ల రోడ్లపైనే చేపలు పోసి విక్రయాలు జరిపారు. చెరువుల వద్ద సైతం చేపలు పట్టడంతో చెరువల వద్ద ప్రజలు గుమ్మిగూడారు. ఇదే అదునుగా వ్యాపారస్తులు చేపల ధరలు విపరీతంగా పెంచారు. మామూలుగా రూ.150 నుంచి 180 ఉండే కేజీ చేపల ధర రూ.200 నుంచి 400కు పెంచారు. అయినా ప్రజలు చేపలు కొనేందుకు ఆసక్తి చూపారు. – సాక్షి నెట్‌వర్క్



భద్రాచలంటౌన్: చేపల విక్రయాలు



దుమ్ముగూడెంలో...



కరకగూడెం: చెరువు వద్ద జనం



చేపలు పడుతున్న మత్స్యకారులు